# ఆ... నిముషం

**శ్రీలతకి ఒళ్లంతా చెమటలతో తడిసిపోయింది. ఏమవుతుందో, ఎందుకలా అవుతుందో ఆమెకి తెలీడం లేదు. విజయ్‌ని వచ్చి కలవమని చెప్పి, ఎందుకు తప్పు చేసానా అని ఆలోచించసాగింది.**

శ్రీలత ఒక ప్రయివేటు బ్యాంకులో మేనే...గా పనిచేస్తోంది. వయసు ఇంకా ముప్ఫై అయిదు దాట లేదు. మంచి పొడగరి. పొడవుకు తగ్గ లావు... తెల్లగా చందనపుబొమ్మలా ఉంటుంది. కష్టమర్లని డీల్ చెయ్యడంలో ఆమెది అందెవేసిన చెయ్యి. ఎ...రితో ఎలా మాట్లాడాలో, ఎవర్ని ఎలా బోల్తా కొట్టించాలో ఆమెకి వెన్నతోపెట్టిన విద్య.

విజయ్ ఆ ఆఫీసులో కొత్తగా చేరిన ప్రొబెషన... ఆఫీసరు. చేరిన రోజునించీ శ్రీలతకి అభిమానిపోయ...డు. ఆమెతో స్నేహం చెయ్యడానికి తెగ ఉవ్విళ్ళూరిపో...వాడు.

ఒకరోజు మధ్యాహ్నం లంచ్ అయిన తర్వాత శ్రీలత కేబిన్‌లోకి వెళ్లి విష్ చేసి కూర్చున్నాడు.

''చెప్పండి... మిస్టర్ విజయ్... ఎనీ ప్రాబ్లం''

''లేదు మేడం. ఇక్కడ చాలా బాగుంది. స్టాఫంతా చాలా సరదాగా ఉంటున్నారు. ...ను చెప్పాలనుకున్నది ఏమిటంటే...''

''చూడండి మిస్టర్ విజయ్. నాకిప్పుడు చాలా పనుంది. మీ పనీ ఇంకా పూర్తవలేదనుకుంటాను. చెప్పదలచుకున్నదేదో వెంటనే చెప్పండి'' కొంచెం అసహనంగా అంది శ్రీలత విజయ్‌ని చూస్తూ.

''కోప్పడకండి మేడమ్! నా మనసులో నేనేదైనా అనుకుంటే అది బయటికి చెప్పేసేవరకూ నామనసూరుకోదు. చెబితే మీరు నన్నపార్థం చేసుకోవచ్చు. కానీ చెప్పకుండా ఉండలేనను కోండి. మీరు చాలా అందంగా ఉంటారు మేడమ్. మిమ్మల్ని చూస్తే చాలా రోజుల్నించి పరిచయమున్న...ట్లు అనిపిస్తుంది మేడమ్'' అన్నాడు విజయ్ కొంచెం ...డియపడుతూ.

తెల్లగా ఉండే శ్రీలత చెక్కిళ్ళు విజయ్ పొగడ్త...తో అరుణోదయ కాంతుల్ని వెదజల్లసాగాయి. శ్రీల... కళ్లల్లో గర్వం తొంగిచూసింది.

''దానిలో ఏముంది విజయ్. కొంతమందిని చూస్తే దగ్గరవ్వాలనిపిస్తుంది. మరికొంతమందిని చూస్తే ...ప్పం చుకుని తిరగాలనిపిస్తుంది. ఇంతకీ అసలు సంగ...మిటో చెప్పనేలేదు'' అంటూ మాటమార్చింది శ్రీలత.


ఆమె మాటలు అతనిలో కొంచెం ధైర్యాన్ని నింపాయి. ''నేనిక్కడ జాయిన్ అయిన దగ్గర్ను... చూస్తున్నాను, మీరు కష్టమర్లని ఆకట్టుకునే విధా... మీ మాటల చాతుర్యం నన్ను మీ అభిమానిగా చే...సాయి మేడమ్!'' అన్నాడు విజయ్ నింపాదిగా.

'ఆహా... ఇది చెప్పడానికా ఇంత బిడియపడ్డారు. చాలా థాంక్స్. ఇంతకు ముందూ ఎంతో మంది నాతో ఇలాగే అన్నారు' అని అతనితో అన్నా, అతను పొగిడిన విధానం ఆమెకి చాలానచ్చింది. అతను ఇంకా పొగిడితే బాగుణ్ణు అనిపించింది ఆమెకి.

ఈ సంఘటన జరిగిన తర్వాత ఎన్నో సార్లు అతను, ఆమెని పొగడ్డం జరిగింది. అదీ కాకుండా అది మార్చినెల అవడం వల్ల సంవత్సరాంతపు లెక్కల్లో, స్టేట్‌మెంట్లు తయారుచేయడంలో శ్రీలతకి మరింత దగ్గరయ్యాడు విజయ్ ఆ రెండువారాల్లో.

ఇద్దరి భావాలూ, అభిరుచులూ, అలవాట్లూ ఒకటే అవడం వల్ల రోజూ ఆఫీసు అయిన తర్వాత కూడా చాలాసేపు ఏవేవో ముచ్చటించుకునేవారు. ఆఫీసు వాళ్లిచ్చిన టార్గెట్‌కి ఇంకా ఇరవై లక్షలు తక్కువైతే తనకి తెలిసిన వాళ్ల ద్వారా డిపాజిట్లు వేయించి ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తిచేసి శ్రీలత అభిమానానికి పాత్రుడయ్యాడు విజయ్.

అనుకున్న టార్గెట్ సాధించిన సంతోషంలో ఒక ఆదివారం ఆఫీసు స్టాఫంతా ఫామిలీస్‌తో సహా ప్రక్కనే వున్న అరకు చూడ్డానికి బస్సులో బయలుదేరారు. అనుకోకుండా శ్రీలత పక్కనే విజయ్ కూర్చోవలసి వచ్చింది. అతని శరీరం ఆమెని తాకినప్పుడల్లా ఆమె ఏదో తెలియని ఉద్వేగానికి లోనయ్యేది. విరహవేదనతో సతమతమవుతున్న ఆమెకి విజయ్ స్పర్శ మహదానందాన్ని కలిగించసాగింది. ఒళ్లంతా పులకరించిపోయింది. ఆరోజంతా ఆ అనుభవం తాలూకు తీపిగుర్తులతోనే గడిపేసింది శ్రీలత.



రాత్రి నిద్రపోయేముందు మాత్రం తన అంతరాత్మ ఆలోచించడం ప్రారంభించింది. తన భర్తకి ద్రోహం చేస్తున్నానేమో అన్న ఆలోచన మనస్సుని గజిబిజి చేసేసింది. భర్త ఆఫీసు పనిమీద రెండు సంవత్సరాల ట్రయినింగు కోసం మలేషియా వెళ్లాడు. చాలా రోజుల్నించి కోర్కెల్ని అణుచుకుని నిలదొక్కుకున్న మనసు ఈ రోజున వేరే మగాడి సహచర్యాన్ని కోరుతుండడం శ్రీలతకి అంతుపట్టడంలేదు.

**వసంత్‌కుమార్ చూరిశెట్టి**

**అడల్ట్స్ ఓన్లీ కథ!** **A**

ఇక మీదట విజయ్ తన రూమ్‌కి వస్తే అనవస గా రావద్దని చెప్పేయాలని నిర్ణయించుకుని నిద్రపో ంది శ్రీలత.

ఈ నిర్ణయం ఎంతోసేపు ఉండేది కాదు. విజ ని చూసిన మరుక్షణం మేఘాన్ని చూసిన నెమలిల మనసు ఆనందంతో పరవశించిపోయేది. రోజు గడు స్తున్నకొద్దీ ఇద్దరూ విడివిడిగా వుండే సమయం లా తక్కువనే చెప్పాలి.

ఒక ఆదివారం ఇంటిలో మెట్లమీద నుంచి జా డ బోతుంటే విజయ్ గబుక్కున వెళ్లి నడుంచుట్టూ చేతులు వేసి పట్టుకున్నప్పుడు, ఆమె పూబంతు అతన్ని మెత్తగా తాకినప్పుడు కలిగిన అందమైన ను భవం, ఆ సమయంలో ఇరువురి శరీరంలో ప్రవ ం చిన వెయ్యి ఓల్టుల తీయని షాకు ఇద్దరికీ మళ్లీ కావాలనిపించింది. ఈ సంఘటన తర్వాత ఇద్ద రాత్రుళ్ళు నిద్ర కరువయ్యింది. నీ పొందు కావా న్న విషయాన్ని జాడగా విజయ్‌కి తెలియజేసింది శ్రీ త. భర్తకి ద్రోహం చేస్తున్నానేమో అన్న ఆలోచనే రా గా మెకి. పెళ్లి అయిన రెండు నెలలకే ఉద్యోగరీత్యా లే షియా వెళ్లిపోయాడు. రెండేళ్ల వరకూ రావడా అవ దతనికి. అతను వెళ్లి అప్పుడే సంవత్సరం గడిచి యింది. రుచి మరిగిన పిల్లికి మళ్లీ, మళ్లీ రుచి చ ాల నిపించడం సహజం! కోరికల్ని అదుపులో పెట్టు లేక పోయింది శ్రీలత.

అందువల్లే ఆ రోజు ఇంట్లోని ఆయాకి సెలవి వెళ్లి పొమ్మంది. సాయంత్రం ఏడుగంటలకి విజయ్‌ని ఇంటికి రమ్మని చెప్పింది. అతని గురించి ఎదురు స్తుంటేనే మనసులో ఏదో మూలభయం. వేసుకు బ్లౌజ్ అంతా చెమటతో ముద్దయిపోయింది. నో ఎండిపోయింది. తనుచేసే పని మంచిదైతే ఎందుక ఇలా అవాలి? నా భర్తకి ద్రోహం చెయ్యడం ఎంత రకూ సమంజసం? మనసు ఆలోచించసాగింది.

'భయమే మనల్ని తప్పులు చేయకుండా కాపా తుంది' అన్న మహాత్మాగాంధీ మాటలు జ్ఞాపకం వచ్చాయి శ్రీలతకి. ఏం చెయ్యడమో పాలుపోవడ లేదామెకి. మనసు చంచలంగా, అర్థం లేని ఆలో లతో సతమతమవుతున్నపుడు చదవమని శ్రీలత క డైరీనిచ్చింది వాళ్లమ్మ. ఆ సంగతి గుర్తుకురావడం ఇల్లంతా వెదికి, పట్టుకున్న డైరీని చదవడం ప్రారం ం చింది.

''చూడు శ్రీ... నాకు తెలుసు. నీకు ఏం కష్టమె చ్చిందో! కొత్తగా పెళ్లయి దాంపత్య జీవితంలోని ం దాన్ని రుచి చూస్తున్న సమయంలో, భర్త ఉద్యోగ ్య వేరే దేశానికో, లేక వేరే చోటికో వెళ్లిపోతే స్త్రీలో ంగి పారలే కోరికలకి కళ్లెం వెయ్యడం చాలా కష్టమవు తుంది. సాధారణంగా స్త్రీకి కోరిక కలగదు. కలి గిందా దాన్ని నిగ్రహించుకోవడం చాలా కష్టమయి తుంది. కానీ మనదేశానికంటూ కొన్ని సంప్రదా యాలూ, కట్టుబాట్లూ ఉన్నాయి. వీటిని కాపాడ్డ ఆడవాళ్లదే పై చేయి. వీళ్లెవరూ చెడుమార్గంలో ప్ర గా ణించలేదు. అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే ప్ర ఒక్కరికీ కఠోరదీక్ష అవసరం. నీకంటూ ఒక లక్ష్యం వుంటే నీ మనసుని అదుపులో పెట్టుకో. లక్ష్యం అంటూ ఏదీ లేదంటే మనస్సాక్షిని చంపుకుని నీ మనసు వెళ్లేదారిలో ప్రయాణించు...''

'లేదు. లేదు... నా మనసు వెళ్లే దారిలో నేను వెళ్లను. నాకంటూ ఒక లక్ష్యం వుంది' అంటూ చదవడం ఆపి పైకి లేచింది శ్రీలత. ఆమె మనసు చాలా తేలికపడింది. ఇక మీదట ఎలా ఉండాలన్న దాంట్లో ఎటువంటి సందేహం లేదామెకి.

వెంటనే భర్తకి ఫోన్ చేసింది ఇంట్లోనించి.

''ఏమిటి లతా! ఎలాగున్నావ్?'' అవతలవైపునించి భర్త ఆదుర్దా.

''ఒంటికి ఏమీలేదు! మనసే కొంచెం తుప్పు పట్టిపోయింది''

''వివరంగా చెప్పు శ్రీ'' అయోమయంగా అడిగాడు.

''ఇన్ని సంవత్సరాలు ఈ దేశంలోని ఆడవాళ్ళు దేన్నైతే ప్రాణపదంగా చూసుకుంటారో దాన్ని, ఇవాళ నా అవివేకంతో కోల్పోయిండేదాన్ని. అదృష్టం బాగుంది ఆ గండం నుంచి గట్టెక్కాను. ఈ విషయం మీతో చెప్పుకుండా దాయాలనిపించక ఫోన్ చేసానండి''

ఫోనుకి మరోవైపునించి నిశ్శబ్దం. కనెక్షన్ కట్ అయిపోయిందా ఒకవేళ? ఇంతవరకూ అలా అవలేదే? ఒకవేళ అతనికి నామీద కోపం వచ్చి మాట్లాడడం మానేసారా? నేను తప్పు చెయ్యబోయానని చెప్పకుండా వుండవలసింది. అసలు ఏ మగవాడైనా భార్యని సహృదయంతో అర్థం చేసుకోగలడా?

మనసు పరిపరివిధాలా పోతూ ఉంటే ''హలో... హలో... ఏవండీ నా మాటలు వినిపిస్తున్నాయా?'' ఆత్రుతగా మ్రోగింది లత గొంతు.

''వినిపిస్తున్నాయి శ్రీ...'' అతని గొంతులో ఆర్ద్రత వినిపించింది. ''మగవాడికీ శీలం ఉండాలని అప్పుడే సంసారం చక్కగా సాగుతుందని ఒక మహాకవి అన్నట్లు గుర్తు. అదృష్టవశాత్తూ నేనూ ఒక అమ్మాయి దగ్గర్నుంచి తప్పించుకొని వచ్చేసాను. ఈ విషయమే నీకు ఫోన్ చేసి చెబుదామనుకునే సరికల్లా నీ వద్దనించి ఫోన్ వచ్చింది '' నిజాయితీగా వినిపించిందతని గొంతు.


''ఏమండీ నిజంగా నేనెంత సంతోషంగా ఉన్నానో తెలుసా?''

''అవున్రా శ్రీ పెళ్లి అనేది రెండు శరీరాల్ని ఒకటిగా చేస్తుంది. భార్యాభర్తలిరువురూ ఒకరి కోసమే మరొకరు బ్రతికినప్పుడు, ఒకరికోసం మరొకరు త్యాగం చేసినప్పుడు, ఒకరిభావాల్ని మరొకరు గౌరవించినప్పుడు నిజమైన అనుబంధం ఇరువురి మధ్యా ఏర్పడుతుందన్నది నిజం! అలాగే ఈ అనుబంధం గట్టిగా ఉండాలంటే ఒకరిపట్ల మరొకరికి నమ్మకం వుండాలి. ఈ నమ్మకం ఉన్న రోజున ఎవరెంత దూరాన ఉన్నా, ఎవరెవరితో ఉన్నా భయం లేదు. ఏదీ వాళ్లని విడదీయలేవు. ఏమంటావ్ శ్రీ''

ఆ ఫోనుకి మాత్రం ప్రాణం ఉండి ఉంటే వాళ్ల సంతోషంలో పాలుపంచుకుని ఎగిరిపడేది.

★

## సెక్స్‌లో బోర్ కొట్టకుండా ఉండాలంటే...



సెక్స్‌లైఫ్ బోర్ కొట్టడానికి ఓ సర్వే వాళ్లు చెప్పిన కారణాలు :

- చాలామంది మగవాళ్ళు సెక్స్‌ని రెండు లేదా మూడు నిమిషాల్లో ముగించడం.
- ఆఫ్టర్‌ప్లే, ఫోర్ ప్లే లాంటివేవీ లేకుండా, ఓ మెకానికల్ వర్క్‌లా ఇంటర్‌కోర్స్‌ని భావించడం
- కబుర్లు కానీ, ప్రేమగా దగ్గరకు తీసుకోవడం గానీ చేయకపోవడం.
- సెక్స్‌పూర్తవగానే అటు తిరిగి పడుకోవడం.

ఇలాంటి ఇంకొన్ని కారణాల వల్ల భార్యలో సెక్స్‌లైఫ్ థ్రిల్ మిస్సవుతుందని ఆ సర్వే వాళ్ళు నొక్కివక్కాణిస్తూ కొన్ని సూచనలు లేదా విన్నపాలు సదరు సదరు మగవాళ్ల కోసం చేసారట.

- సెక్స్‌కు ప్రిపేరయ్యేముందు పార్ట్‌నర్‌తో రొమాంటిక్ కబుర్లు, ప్రేమ ముచ్చట్లు చెప్పుకోండి.
- సెక్స్ ముగిసిన వెంటనే అటు తిరిగి పడుకోకుండా సరదాగా కబుర్లతో, టచ్చింగులతో స్పెండ్ చేయండి.

–విరజ